

## తెలుగుదేశం

# రాజకీయ తీర్మానం

## (ముసాయిదా)



తెలుగుదేశం
పార్టీ

# మహానాడు

2022 మే 27, 28 - ఒంగోలు

# మహానాడు 2022 - ఒంగోలు
# రాజకీయ తీర్మానం (ముసాయిదా)

**40 వసంతాల తెలుగుదేశం**

తెలుగుదేశం ఆవిర్భావమే ఒక సంచలనం. ఆనాడు ప్రజల ఆశల నుండి తెలుగుప్రజల ఋణం తీర్చుకోవాలన్న నందమూరి తారక రామారావు తపన, ఆశయం, ఆవేశం నుండి తెలుగుదేశం ఉద్భవించింది. అన్న ఎన్టీఆర్ ఆత్మగౌరవం నినాదం ఇవ్వగా చంద్రన్న ఆత్మవిశ్వాసం అనే ఆయుధాన్ని ఇచ్చారు. తెలుగుప్రజల ఆధరణ పొందింది. నలభై ఏళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భంగా నిశ్చయంగా తెలుగుదేశం పార్టీ పండుగ చేసుకోవల్సిన సందర్భమే. దుష్ట శక్తుల గ్రహణం తొలగి తెలుగుతేజం దశ,దిశలా వ్యాప్తి చెందాలన్న లక్ష్యంతో కుల,మత, ప్రాంతీయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం రూపుదిద్దుకొన్నది. తెలుగువారంతా పచ్చగా వుండాలని,అన్ని రంగాల్లో తెలుగోడు ముందుండాలని తెలుగుదేశం ఆకాంక్ష,లక్ష్యం. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాకనే సమాజంలోని అణగారిన వర్గాలకు, కులాలకు రాజకీయంగా,సామాజికంగా గుర్తింపు వచ్చింది.బడుగుల బతుకుల్లో వెలుగులు నింపి, నిరుపేదల ఆకలి తీర్చి గూడులేని దీన జనులకు నీడనిచ్చింది మహోజ్వలంగా మొదలయిన తెలుగుదేశం ప్రస్థానం ఇప్పుడు తన నలభై ఏళ్ళు పూర్తి చేసుకొన్నది.ఈ నలభై ఏళ్లలో ఎన్నో ఎత్తు,పల్లాలు దాటుకొంటూ చరిత్ర గతిలో తన ఉనికిని బలంగా చాటుకొంటూనే వున్నది.ఎన్నడూ ఓటమి నిరాశతో వెనకడుగు వేసిఎరుగదు,సంక్షోభం ఎదురైనప్పుడల్లా మరింత పట్టుదలతో ముందడుగు వేస్తూనే వుంది.ఎన్ని ఆటు,పోట్లు ఎదురైనా ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి పరిణత ప్రస్తానం సాగింస్తోంది తెలుగుదేశం. 22 ఏళ్ళు తెలుగుప్రజలను పాలించింది. కేంద్రంలో కనీసం అయిదు ప్రభుత్వాలు ఏర్పడటానికి, మనగలగడానికి కారణం అయింది.

ఒక ప్రాంతీయ పార్టీని పార్లమెంట్ లో ప్రధానప్రతిపక్షంగా నిలిపిన ఘనత కూడా తెలుగుదేశానిదే. ఎవరు అనుకోని విధంగా 100 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీని 9 నెలల్లో కూకటి వేళ్ళతో పెకలించి వెయ్యడం భారత దేశ చరిత్రలో ఎరుగనిది. ఎన్టీఆర్ తనకు తాను సృష్టించి న చరిత్ర అది. తెలుగు గడ్డమీదనే కాదు యావత్తు భారత దేశంలోనే అనితర సాధ్యమైన సంచలనాలను తెలుగుదేశం పార్టీ సృష్టించింది. రాజకీయాలలో జయాపజయాలు రాత్రి, పగలు వంటివి. అవి ఒకదాని వెంట ఒకటి వస్తుంటాయి. వాటిని ఎవరు ఆపలేరు.

1982 మార్చి 29 ఆవిర్భావం నుండి 2022 మార్చి 29వరకు తెలుగుదేశం స్థాపించి నాలుగు దశాబ్దాలు. ఇది మంచి యవ్వన దశ. ఈ నలభై ఏళ్లలో ఎన్టీఆర్ 13 ఏళ్ళు పార్టీ అధ్యక్షుడుగా వుండగా, నారా చంద్రబాబు నాయుడు 27 ఏళ్లుగా అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. ఎన్టీఆర్ 8 ఏళ్ళు ముఖ్యమంత్రిగా వుండగా, చంద్రబాబు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా వున్నారు. మొత్తం ఈ 40 ఏళ్లలో 22 ఏళ్ళు అధికారంలో వుండగా, 18 ఏళ్ల ప్రతిపక్షంలో ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తెలుగుదేశం తన భాధ్యతను నిర్వహించడంలో అన్నీ పార్టీలు కన్నా ముందున్నది. ప్రజాస్వామ్య పద్దతిలో తెలుగుదేశం నిర్వహించిన పాత్ర రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో తెచ్చిన మార్పులు, ప్రవేశపెట్టిన ఆలోచనలు ప్రజల, రాష్ట్రాభివృద్ధికి దోహదపడ్డాయి అనడంలో సందేహం లేదు. అధికారంలో ఎన్నాళ్ళు వున్నామన్నదానికంటే ఆ సమయంలో రాష్ట్రానికి, సమాజానికి ఎంత అదనపు విలువ చేకూర్చింది తెలుగుదేశ పార్టీనే.

## ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాటం

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పాత్ర అత్యంత విలువైనది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం ఈ బాధ్యతను తెలుగుదేశం సక్రమంగా నిర్వహిస్తోంది. చట్టసభల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి, చట్టసభలలోను, వెలుపల ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీయటం.. విధానాల రూపకల్పనలో ప్రభుత్వాలకు సూచనలు చేయటం వాటి బాధ్యత  తెలుగుదేశం పార్టీ తూచ తప్పకుండా నిర్వహిస్తోంది. పేదలకు అండగా నిలబడి, ప్రతి క్షణం ప్రజల పక్షాన నిలిచి ప్రజాసమస్యలపై తెలుగుదేశం పార్టీ రాజీలేని పోరాటం చేస్తోంది.

వైసీపీ నేతల అరాచకాలు, ఉన్మాద చర్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది .. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పనిచేస్తుంది.

## అభివృద్ధిలో వెనుకబడ్డ రాష్ట్రం :

మూడేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది.  టీడీపీ హయాంలో అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉన్న ఏపీ నేడు అధమ స్థాయికి దిగజారింది. టీడీపీ హయాంలో డబుల్ డిజిట్ వృద్ధి రేటు సాధించిన రాష్ట్రం నేడు సింగిల్ డిజిట్ కే పరిమితమైంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, నీతి అయోగ్ నివేదికల్లో అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను జగన్ రెడ్డి అట్టడుగు స్థాయికి దిగజార్చారు.  రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాకపోగా జే ట్యాక్స్ కోసం ఉన్న పరిశ్రమలను తరిమేసి యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేకుండా చేశారు. అమరావతిని నిర్వీర్యం చేసి 15 లక్షల మంది యువతకు ఉపాధిని దూరం చేయడమే కాక, రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చారు. పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టులన్నీ ఎక్కడిక్కడ నిలిచిపోయాయి, కొత్తగా ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, అదనంగా ఒక్క ఎకరాకు నీరివ్వలేదు. 3 ఏళ్లలో 2 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఏపీని రైతు ఆత్మహత్యల్లో 3 వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2 స్థానంలో నిలిపారు.ప్రశాంతతకు మారు పేరయిన ఏపీలో నేడు అరాచకాలు, అల్లర్లు పెరిగిపోయాయి, ఎక్కడ చూసినా ప్రజలపై దాడులు, హత్యలు, మహిళలపై మాన భంగాలతో క్రైమ్ రేట్ పెరిగింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం కూనీ

తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే హక్కు.. ఎన్నికల నిర్వహణ ద్వారా రాజ్యాంగం ప్రజలకు కల్పించింది. కానీ జగన్ రెడ్డి ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు సిద్ధించిన హక్కుల్ని కూడా అధికార మదం, డబ్బుతో నాశనం చేసేందుకు ప్రయత్నించారు. శాంతియుతంగా జరగాల్సిన ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టించారు. స్వేచ్ఛగా ఓటు వేసే హక్కూ లేదు. ఎన్నికల్లో పోటీ చేసే హక్కునూ కాలరాశారు. ప్రజాస్వామ్యానికి జగన్ రెడ్డి ప్రమాదకరంగా తయారయ్యాడు. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, ధ్రువపత్రాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం, నామినేషన్లు చించేయడం, దొంగ ఓట్లు, రిగ్గింగ్ వంటి అప్రజాస్వామిక విధానాలతో ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టి సామాజిక న్యాయానికి విఘాతం కలిగించారు.

## మాఫియాలకు కేంద్రంగా రాష్ట్రం :

డ్రగ్స్, ఎర్రచందనం, గంజాయి, మైన్, ల్యాండ్, శాండ్, వైన్ మాఫియాలకు రాష్ట్రాన్ని అడ్డాగా మార్చి దోపిడీ చేస్తున్నారు. ముంద్రా పోర్టు నుండే  కాదు, నలుదిక్కుల నుండి హెరాయిన్, కొకైన్, గంజాయి వంటి భయంకర మత్తు పదార్ధాలు రాష్ట్రంలోకి చొరబడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో మాదక ద్రవ్యాల మహమ్మారి ఎక్కడి కక్కడ జడలు విరబోసుకొంటున్నది. ఎక్కడ మాదక ద్రవ్యాలు పట్టు బడినా ఆ మూలాలు ఆంధ్రప్రదేశ్‌తో  ముడి పడి ఉండటం ఆందోళనకరం. అధికార పార్టీ పెద్దల సహకారంతో జరుగుతున్న ఈ మాఫియా, యువత భవితను బలిపీఠంపైకి ఈడ్చుకు పోతోంది. జగన్ ప్రభుత్వం పెంచి పోషిస్తున్న డ్రగ్స్, గంజాయి, లిక్కర్ మాఫియాపై  సమర

శంఖం పూరించడం తక్షణ అవసరం. జాతి పురోగతికి ఆధార భూతమైన రేపటి పౌరుల భవితను బలి పీఠం మీదకు నెడుతున్న వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టాలి.

**మరో శ్రీలంకగా ఏపీ - మితిమీరిన అప్పులు - బాదుడే బాదుడు :**

ఆర్థిక నేరస్థుడు, ప్రిజనరీ పాలనలో ఏపీ మరో శ్రీలంక కాబోతోంది. ఇప్పటికే 8 లక్షల కోట్లకు పైగా అప్పుల చేసింది. ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోర వైఫల్యం చెందిన శ్రీలంక అధ్యక్షుడు ఇంటిని ప్రజలు, యువత ముట్టడించినట్టే త్వరలో జగన్ రెడ్డి ఇంటినీ ప్రజలు ముట్టడించే పరిస్థితి తెచ్చుకునేలా ఉన్నాడు. తిండిలేక శ్రీలంకలో ప్రజలు అల్లాడుతున్నారు. కరెంటు చార్జీల పెంపు, పన్నుల భారంతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఏపీ ప్రభుత్వ నిర్ణయాలతో భవిష్యత్‌లో రాష్ట్రంలోనూ అటువంటి పరిస్థితులు.

**విధ్వంసం - స్టేట్ టెర్రరిజం :**

ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనకు శ్రీకారం చుట్టిన జగన్మోహన్ రెడ్డి మూడేళ్లుగా అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. 2-3 లక్షల కోట్ల సంపద సమకూర్చే అమరావతిని నాశనం చేశారు. పోలవరం ప్రాజెక్టును సందిగ్ధంలో పడేశారు. జే ట్యాక్స్ తో భయపడి పారిశ్రామిక వేత్తలను తరిమేస్తున్నారు. పాలన మరిచి ప్రత్యర్థులపై కక్ష సాధింపు చర్యలకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. అక్రమ కేసులు బనాయించి జైలు పాల్జేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దాడులు చేస్తున్నారు. రాష్ట్రాన్ని కుల, మత, ప్రాంతాల వారీగా విభజించి మూడు ముక్కలాట ఆడుతూ అరాచక పాలన సాగిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్ని ప్రహసనంగా మార్చారు. ఆర్థిక సంఘం నిధుల్ని పంచాయతీల అనుమతులు లేకుండా రూ.7,662 కోట్లు దారి మళ్లించి వికేంద్రీకరణపై గొడ్డలివేటు వేశారు. పత్రికా స్వేచ్ఛ హరించే 2430 నల్ల జీవో తెచ్చారు. రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు చేశారు. ప్రతిపక్ష కార్యాలయాలు, ఇళ్లపై, ఆస్తులపై, దేవాలయాలపై దాడులు చేశారు. రాష్ట్రంలో స్టేట్ టెర్రరిజం నడుస్తోంది.

**సంక్షేమం నిల్.. అవినీతి ఫుల్ :**

తండ్రి అధికారంలో ఉన్నపుడు క్విడ్ ప్రో కో విధానాలతో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఇప్పుడు మూడేళ్లలోనే రూ.1.80 లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ల్యాండ్ × శాండ్ × వైన్ × మైన్ × డ్రగ్స్ × గంజాయి మాఫియాలను పోషిస్తూ ప్రజల ఆస్తుల్ని కూడా బొక్కేస్తున్నారు. అలా సంపాదించిన అక్రమ సొమ్ముతో ఓట్లు కొనుగోలు చేయడమే తప్ప ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచనకు తిలోదకాలిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలను దూరం చేసి.. వారిని రోడ్డున పడేస్తున్నారు. సామాజిక న్యాయాన్ని పాటించి సంపద పంపిణీ చేయకుండా .. ప్రతి స్కీములోనూ స్కాము చేస్తూ ప్రజల్ని దోచుకుంటున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా కాకుండా జగన& రెడ్డి ఆస్తుఉలు పెంచుకునేలా వ్యవహరిస్తున్నారు.

అసమర్థులు, నేరస్తులు, మోసగాళ్లు అధికారం చేపడితే పరిస్థితి ఏ విధంగా ఉంటాయో.. ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న పరిస్థితులే నిదర్శనం. పేదలకు అండగా నిలబడే సంక్షేమ పథకాలను రద్దు చేసి.. వ్యక్తుల ప్రయోజనాలకు, ప్రత్యేకించి జగన్ రెడ్డి గ్యాంగ్ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తునారు. పాతపథకాల పేర్లు మార్చడం, టీడీపీ కట్టిన ఇళ్లకు, కార్యాలయాలకు రంగులేయడం, ఉపాధికి, అభివృద్ధికి ఉపయోగపడే పథకాలను అటకెక్కించి.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని కాలరాశారు. అన్నక్యాంటీన్లు, పండగ కానుకలు దూరం చేసి ఆకలి కేకలకు నెలవుగా చేశారు. చంద్రన్న బీమా, చంద్రన్న బాట వంటి పథకాలను నిలిపివేశారు. రాష్ట్ర భవిష్యత్ నిర్మాణానికి దోహదపడే యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. చేయని అభివృద్ధిని బూచిగా ఊపించి వేలాది ఎకరాల అసైన్డ్ భూములను దోచుకున్నారు. సొంత మనుషులకు అవకాశాలు కల్పించడం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు వర్గాలను అణగదొక్కారు.

**జాతీయ రాజకీయాలు - టీడీపీ పాత్ర :**

ఒక సిద్ధాంత ప్రాతిపదికన, జాతీయ రాజకీయాల్లో ప్రధాన శక్తిగా ఒక ప్రాంతీయ పార్టీ కీలక భూమిక పోషించడం తెలుగుదేశంతోనే ప్రారంభమ్కెంది. 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత దేశంలో కాంగ్రెస్

పార్టీ ఏక చత్రాధిపత్యానికి గండి పడింది. 1984 పార్లమెంట్ ఎన్నికల్లో లోక్‌సభలో 35 మంది ఎంపీలతో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా నిలిచి తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించింది. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా కీలక శక్తిగా మారింది. తెలుగువారి ఆత్మగౌరవానికి చిహ్నంగా నాడు ఎన్టీఆర్ నిలిస్తే.. నేడు తెలుగువారి ఆత్మ స్థైర్యానికి చిరునామాగా నారా చంద్రబాబు నాయుడు గారు నిలిచారు.

జాతీయ భావాలున్న ప్రాంతీయపార్టీ తెలుగుదేశం. తెలుగు ప్రజల ప్రయోజనాల కోసమే కాకుండా జాతీయ ప్రయోజనాల కోసం కూడా పని చేయటం జరిగింది. సిద్ధాంత ప్రాతిపదికన, విధాన ప్రాతిపదికన తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంది. ఏక పార్టీ ఆధిపత్యంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నప్పుడు అనేక పర్యాయాలు ప్రతిపక్ష పార్టీలను ఒకే వేదికపైకి సమీకరించడం ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రజా సమస్యలపై, ప్రభుత్వ విధానాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపించడంలో అన్న ఎన్టీఆర్, చంద్రబాబునాయుడుగారు ప్రముఖ పాత్ర పోషించారు. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీఏ ప్రభుత్వాల ఏర్పాటులోను, పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ చేసిన కృషి, జాతీయ రాజకీయాలపై చూపిన ప్రభావం ఎవరూ మరచిపోలేనిది. కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధమైన సహకార ధోరణి ఉండాలని, ఏ విధమైన పొరపచ్చాలులేకుండా సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కలిసి పనిచేయాలన్నది తెలుగుదేశం విధానం. ఇదే సమయంలో రాష్ట్రాల హక్కులను పరిరక్షించుకుని వాటి ఉనికిని కాపాడుకోవడంలోకూడా తెలుగుదేశం పార్టీ విధానపరంగా పోరాటాలు చేసింది. తెలుగు ప్రజలు దేశంలో ఏ రాష్ట్రంలో ఉన్నా, విదేశాల్లో నివసిస్తున్నా వారి అభివృద్ధికి, శ్రేయస్సుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడివుంది.

**భవిష్యత్ కర్తవ్యం :**

తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే తెలుగుదేశం పార్టీ బలోపేతమవ్వాలి. సామాజికంగా అణగారిన వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు మరింత విశేషంగా కృషి చేయాలి. రైతులు, మహిళలు, యువత హక్కుల కోసం, వారిపై జరగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. ఆదివాసీల హక్కుల రక్షణకు, మైనార్టీ హక్కుల పరిరక్షణకు కృషి చేయడానికి తెలుగుదేశం పార్టీ ముందుంటుంది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీని పటిష్టం చేసుకోవాలి. ప్రభుత్వ అవినీతి, అక్రమాల, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి.

**ఆంధ్రప్రదేశ్ పున:నిర్మాణానికి పునరంకితమవుదాం :**

నలభై ఏళ్ళు పూర్తిచేసుకున్న ఈ తరుణంలో ఎన్టీఆర్ ఏ ఆశయాల కోసం అయితే కలలు కన్నారో వాటిని నిజం చెయ్యడానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలి. తెలుగుదేశం పార్టీ తెలుగుప్రజలకు చారిత్రిక అవసరం. కావున ఈ నలభై ఏళ్ల వేడుకతో మరొకసారి కొత్త పోరాటానికి కార్యోన్ముఖులం అవుదాం. వైకాపా ప్రభుత్వ అసమర్ధ, అవినీతి, నిరంకుశ పరిపాలన కారణంగా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అంధకారమైంది. ఈ విపత్కర పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవడం కొరకు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కొరకు తెలుగుదేశం నాయకులు అందరూ కార్యోన్ముఖులు కావాలి. రాష్ట్రాన్ని పాలించేవారు అసమర్థులు, అవినీతిపరులు, ఆర్థిక నేరస్తులైతే ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయో, రాష్ట్రం ఏ విధంగా నష్టపోవాల్సి వస్తుందో వివరించాలి. స్వార్ధ రాజకీయ శక్తుల కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉంది. అధికారం కోసం కులం, మతం, ప్రాంతం, భాష వంటి అంశాలను రెచ్చగొట్టి ప్రజలను చీల్చి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న స్వార్ధ రాజకీయ శక్తుల అవకాశవాదాన్ని ప్రజల్లో వివరించాలి. రాష్ట్రాన్ని చరిత్ర ఎరుగని సంక్షోభంలోకి ప్రజల్ని సమాజం ఎరుగని బాధల్లోకి నెట్టిన విధానాన్ని ప్రజల్లో వివరించాలి. ప్రభుత్వ అసమర్ధ, ,ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేస్తూనే, మరో వైపు వివిధ కారణాలవల్ల పార్టీకి దూరమైన వర్గాలను దగ్గరకు చేర్చుకొనే ప్రయత్నాలు ముమ్మరం చెయ్యాలి. అన్ని స్థాయిలలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవడానికి బలమైన వ్యూహాన్ని అమలు చేస్తూ భవిష్యత్తులో ఏ సమయంలో ఎన్నికలు వచ్చినా ధీటుగా ఎదుర్కొని విజయం సాధించాలి – రాష్ట్రాన్ని కాపాడుకోవాలి.

**ముగింపు :**

డా.బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ, మహాత్మా పూలే, బాబూ జగ్జీవన్ రాం వంటి మహనీయుల ఉన్నతాశయాలకు తూట్లు పొడిచేలా జగన్ రెడ్డి పాలన సాగుతోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు నాటి పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయి. నాడు ఎన్టీఆర్ నూతన రాజకీయ విధానంతో.. బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాముల్ని చేస్తూ.. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడారు. యువతకు పెద్దపీట వేశారు. అదే పంథాను తెలుగుదేశం పార్టీ ఇప్పటికీ కొనసాగిస్తూ.. రానున్న రోజుల్లో యువత, మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది. మరో వందేళ్లకు సరిపడా నాయకత్వాన్ని అందించేలా ప్రణాళికతో ముందుకు వెళ్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఉన్నతికి కృషి చేస్తుంది.

ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇవ్వడం కోసం నాడు గాంధీ పోరాటం చేశారు. నేడు వైసీపీ అరాచక పాలనలో బందీ అయిన రాష్ట్రాన్ని విముక్తి చేయడానికి తెలుగుదేశం పోరాడుతోంది. రాజధాని విధ్వంసం చేశారు. రాజధాని లేకపోవడంతో పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయాయి. పాలనలో సంస్కరణలు తీసుకొచ్చి యువతను మేధావులుగా తీర్చిదిద్దారు నాడు ఎన్టీఆర్. ఆ తర్వాత రాష్ట్రాన్ని ప్రపంచ చరిత్రలో తెలుగోడిని అత్యున్నత స్థాయిలో నిలిపేందుకు.. నారా చంద్రబాబు నాయుడు శ్రమించారు. ఆంధ్రప్రదేశ్ ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దడంతో తెలుగువారు ప్రపంచంలోని వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. కానీ... నేడు జగన్ రెడ్డి పాలనలో గంజాయి, డ్రగ్స్ కు బానిసల్ని చేసి యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు తన విజన్ తో రాష్ట్ర ఆదాయాన్ని పెంచి, ప్రజలు ఆర్థికంగా స్థిరపడేలా, వారి ఆదాయం పెంపొందేలా కృషి చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలహీన వర్గాల వారిని చంద్రబాబు నాయుడు ప్రోత్సహించారు. పార్టీ ఆవిర్భావ సమయంలో ఎన్టీఆర్ చేపట్టిన సంస్కరణలను.. చంద్రబాబు నాయుడు ఆచరించారు.. ఆచరిస్తూ ఉన్నారు. యువతకు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగం కల్పించడంలో తనకు మించిన వారు లేరని నిరూపించారు.

ధన బలం, అధికార బలం రాజకీయాల్లో తగ్గితేనే.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజకీయ అవకాశాలు మెరుగుపడతాయి. సామాజిక న్యాయం, సమన్యాయం జరుగుతుంది. ప్రజలకు స్వచ్ఛమైన, సమన్యాయంతో కూడిన పాలన అందించేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుంది.

## క్విట్ జగన్ - సేవ్ ఏపీ